# జాతకం

పేరు: పావుశెట్టి శ్రీనివాస్
పుట్టిన ఊరు: ఘనాపూర్(ములుగు), వరంగల్ జిల్లా
ప్రశ్న: మేడమ్‌గారు! మా అమ్మాయి పుట్టిన తేది: 04-03-2012, రా॥ 08:13 ని॥, వరంగల్. మా అమ్మాయి జాతకం చెప్పగలరు.

చిన్నపిల్లలకి 12 ఏళ్ళు వచ్చే వరకూ బాలారిష్ట దోషాలు ప్రసక్తే మాట్లాడతారు. 'అర్ధాష్టమశని' పైగా రాహువుతో కలయిక ప్రస్తుము 2014 నవంబర్ దాకా ఉంది. ఒకసారి నవగ్రహజప ము మంచిది. అన్ని విధాల అభివృద్ధి ఉంటుంది. ఆ అమ్మాయికి... వారందరికి మేము చెప్పే సమాధానం ఇదే... ప్రత్యేకంగా పర్సనల్ అపాయింట్‌మెంట్ ద్వారా కల్సి సందేహనివృత్తి చేసుకోండి!

★★★

పేరు: గదలే సంగీత
పుట్టినతేది: 08-03-1969,
ఉదయం॥ 11:00 ని॥
పుట్టినతేది: సూర్యాపేట, నల్గొండ జిల్లా
ప్రశ్న: మేడమ్, నా జాతకము తెలుసుకోవాలనుకుంటున్నాను.

జాతకములో ఏమి ప్రత్యేకమైన విషయము కావాలో మీరు తెలియచెయలేదు. మీ ప్రశ్న ఏమీ అడగాలనుకుంటున్నారో వివరంగా చెప్పండి. మీకు ప్రస్తుతం ఏలినాటి శరి నడుస్తున్న రీత్యా చేస్తున్న పనులలో, ఆలోచనలలో, ఆశించిన ఫలితాలు తక్కువగా వుండే సూచనలు. శని, జపము, హోమం చేయండి కాలం, శ్రమ, ధనము వృధా కాకుండ... సుమంతో సుమంతో శ్రీ కేర్తనీర్యార్జునాయనమః అన్న శ్లోకాన్ని నిత్యము గంట పఠించండి.

## ఆలయాలను సందర్శించండి!

★ ప్రతి గురువారం దేవాలయ సందర్శన
★ డైమండ్ లాకెట్ పెద్ద అయ్యాక వెయ్యండి
★ దుర్గా శ్లోకాలు మొ॥ వినిపించటం మేలు
★ 'ఈశాన్యం' అంతగా పనికి రాదు
ఈ చిన్న చిన్న పనులు చేయండి మంచి ఫలితాలుంటాయి.

★★★

పేరు: బి. ప్రేమ్‌కుమార్
పుట్టినతేది: 27-05-1979,
ఉదయం॥ 04:05ని॥
పుట్టిన ప్రదేశం: వారాసిగూడ, సికింద్రాబాద్
ప్రశ్న: మేడమ్, నాకు ఇప్పుడు మంచి ఉద్యోగం లేదు. నేను ఎప్పుడు మంచిగా సెటిల్ అవుతాను.

మీకు జూన్ 2014 లోపలే మంచి జాబ్ వచ్చే అవకాశాలున్నాయి. కానీ కొన్ని పరిహారాలు పాటించటం మేలు.
★ ఇంద్రనీలము కుడిచేతి మధ్యవేలుకి ధరిచండి 1 కేరెట్‌పైన
★ ప్రతి ఆదివారము దేవాలయ సందర్శన
★ తూర్పు ముఖము అంతగా పనికిరాదు
★ పడమర, ఉత్తరము మంచి దిక్కులు
ఇవి పాటించి చూడండి.

★★★

పేరు: శ్రీను కేశవరపు
పుట్టినతేది: 14-01-1991,
ఉదయం: 04-15ని॥
ప్రశ్న: మేడమ్, నా జాతకం చెప్పగలరు.

మీకు కావాల్సిన ప్రశ్నను ప్రత్యేకంగా అడగాలి. కానీ జాతకము చెప్పాలి అంటే పర్సనల్ అపాయింట్‌మెంట్ తీసుకొని సంప్రదిస్తే జాతకము పూర్తిగా చెప్పగలము. జాతక చక్రములో 12 భావాలుంటాయి. ఒక్క భావాన్ని బట్టి ఒక్కో ఫలితాలు ఆధారపడి ఉంటంది. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, గృహం మరియు సంపాదన మొదలగున్నవి అంశాలు అన్నీ కలిపి చెప్పటము 'జాతకము' అంటే మీకు కావాల్సిన ఒక అంశాన్ని ప్రత్యేకంగా అడిగితే మేము చెప్ప టానికి వీలుంటుంది. ఇది మీకే కాదు, ఇలా అడిగే



డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

★★★

పేరు: పిల్లా గణపతి కుమార్
పుట్టినతేది: 03-03-1955,
రా॥ 12.35(ఉదయం)
పుట్టిన ఊరు: విజయవాడ
ప్రశ్న: మేడమ్, నా కొడుకు, కూతురు పెళ్ళిళ్ళు చేసుకొని దూరంగా ఉంటున్నారు. వారు నాతో ఆప్యాతగా ఉండగలరా? (ఎందుకంటే నేను రెండోపెళ్ళి చేసుకొన్నాను)

పంచమభావము ప్రస్తుము కొంచెం గ్రహదోషములతో వున్న రీత్యా కనీసం 2014 నవంబర్ దాకా ముఖ్యంగా 2014 జులై దాకా నడిచే సమయంలో వారితో కొంచెం అవగాహనాలోపము ఉంటుంది. ఆ తరువాత పర్వాలేదు. అయినా మీరు పరిహారలు పాటించడం మేలు.
పరిహారాలు:
★ 'పశ్చిమ వాయువ్యం' పనికిరాదు
★ చేతికి పగడం, ముత్యం ఉంటే తీసెయ్యండి
★ కెంపు, పుష్యరాగం కలిపి కుడిచేతి ఉంగరం వ్రేలుకి ధరించండి
★ శని, రాహు, కుజ గ్రహములకి వీలయితే జపం, హోమం
★ ప్రతి సోమవారం 'శంకరుని' దేవాలయము (10 వారాలు) పూజ చేయించండి.

★★★

మీ సందేహాలని క్లుప్తంగా
(మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....................................
పుట్టిన తేదీ : ....................................
పుట్టిన సమయం : ..............................
పుట్టిన ఊరు (మండలం) : ..................
ప్రశ్న : ....................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
SPR publications, Surya Soudha,
Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, (Near) Ayappa Society,
Chandanayak Thanda, Madhapur,
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# రాశిఫలం

## 6-4-2014 నుండి 12-4-2014



మేష రాశి : ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు, ఋణాలు వసూలు, జీవితభాగస్వామి నుండి ఆర్థికసహాయం, విద్యార్థుల అవసరాలకి, అభివృద్ధికి ధనవ్యయము, శ్త్రువులపై విజయము, భాగస్తులతో విభేధాలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించుట.



వృషభ రాశి : వృత్తిలో లాభదాయకం, ప్రోత్సాహం, ఉన్నతవిద్య ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ ఖర్చులు పెరగటం, ఆకస్మిక ఆదాయం, చిట్స్ మొ॥ ధనం అందటం, కుటుంబంలో గౌరవ ప్రతిష్టలు, మాటకి విలువ, శుభ కార్యాలు. ఉపాధ్యాయులు, న్యాయవాదుల ఆదాయం పెరుగుతుంది. గుర్తింపు లభిస్తుంది.



మిథున రాశి : వృత్తిమార్పుకై ప్రయత్నాలు, మధ్యవర్తులకి, కమీషన్ వ్యాపారస్థులకి లాభసాటి స్థిరాస్థులపై పెట్టుబడి పెడతారు. కుటుంబంలో ఒకరి ఆరోగ్యము అందోళనకరంగా వుంటుంది. పిల్లల అభివృద్ధికి ఆటంకాలు, విద్యార్థులు చదువుపై శ్రద్ధ, విద్యావంతులైన స్త్రీలతో పరిచయాలు. తల్లి తరవు బంధువులనుండి ఆదాయము స్పెక్యులేషన్, జూదము, లాటరీలలో నష్టాలు.



కర్కాటక రాశి : కొత్త వ్యాపారమునకు కావలసిన ప్రయత్నాలు చెస్తారు. ఋణ ప్రయాత్నాలు ఫలిస్తాయి. సంఘంలో పేరు ప్రతిష్టలు, పలుకుబడి పెరుగుతాయి. కుటుంబ కలహాలు వలన మానసిక అశాంతి, నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం, వాహనములు నడిపేటవుడు జాగ్రత్త అవసరం, వుణ్య కార్యక్రమాల కొరకు దూరప్రాంత ప్రయాణముల కొరకు ధనవ్యయం.



సింహ రాశి : ఆకస్మిక ధనలాభము, మీలో ఉన్న ప్రతిభకు గుర్తింపు, ప్రోత్సాహము పిల్లలనుండి సహాయ సహకారాలు, వుణ్యక్షేత్ర సందర్శన, పోటీ పరీక్షలలో విజయము, నూతన పరిచయాలు, ప్రభుత్వ అధికారుల వలన చికాకులు, అనవసరమైన ఆందోళనలు.



కన్యారాశి : అనవసర ప్రయాణాలు, వృధాఖర్చు, ముఖ్యమైన ప్రయాణాలు వాయిదాపడటము, వృత్తిలో గుర్తింపు లేకుండుట. బంధువులతో విరోధాలు, అధిక ధనవ్యయం, జీవిత భాగస్వామితో మనఃస్పర్థలు, సాహసవృత్తులవారు వాహన చోదకులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య విషయములో జాగ్రత్తలు తీసుకోవాలి.



వృశ్చిక రాశి : ఆకస్మిక ధనలాభం, మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు, ఋణములు వసూలు అగును. పోటీ పరీక్షలలో విజయం, కోర్టు సమస్యలు వాయిదా పడుట, వృత్తిలో అధికారుల వలన ఇబ్బందులు, తండ్రి తరువు బంధువులతో విరోధాలు, స్థిరాస్తులు, వాహనాలు కొనుగోలు చేయుటకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.



మీన రాశి : శ్త్రువులపై విజయము, స్థిరాస్తులకై పెట్టుబడి పెడతారు, విద్యార్థులకి ఉన్నత విద్యావకాశాలు, గృహములో శుభకార్యాలు, నిరుద్యోగులకు నూతన ఉపాధి అవకాశాలు, స్థిరాస్థులకై పెట్టుబడి, మిత్రుల కోసము దీర్ఘకాలిక పెట్టుబడి, వృత్తిలో అభివృద్ధికి ఆటంకాలు వుంటాయి.



ధనుస్సు రాశి : వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి, వృత్తిలో ప్రోత్సాహకరంగా వుంటుంది. మిత్రులనుండి సహాయ, సహకారాలు, ఇష్టమైన వ్యక్తులని కలుసుకుంటారు, తండ్రి, తల్లి యోగక్షేమ విచారణకు వృత్తిలో మార్పుకి ప్రయత్నాలు, అన్నదమ్ములను ఆదుకుంటారు. ఆర్థిక సమస్యలు పెరుగుతాయి. రావల్సిన ధనము సకాలంలో రాక, ముఖ్యమైన పనులు వాయిదా.



మకర రాశి : కుటుంబంలో శుభకార్యాలు, బాకీలు వసూలు, తల్లి తరవు బంధువుల సహకారము, పోటీ పరీక్షలలో విజయము, వాహనాలతో ఇబ్బందులు, వృత్తిలో అభివృద్ధి, అపనిందలు, సంబంధంలేని సమస్యలలో ఇరుక్కోవటం, వాక్చాతుర్యంతో సమస్యలు పరిష్కారాలు అవుతాయి. సమయస్ఫూర్తితో అధిగమిస్తారు.



కుంభ రాశి : వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది, ఆకర్షణీయంగా కనపడే ప్రయత్నము చేస్తారు. విలువైన వస్తువులు, ఆభరణాలు సమకూర్చుకుంటారు. కుటుంబ అవసరాలకి జీవిత భాగస్వామి నుండి ఆర్థిక సహకారము, బంధువులతో విరోధాలు, సంతానము విషయములో శుభవార్తలు వింటారు.



తులా రాశి : కంప్యూటర్, బ్యాంకింగ్ మీడియా వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. విద్యార్థులకి ఉన్నత విద్యావకాశం, జీవిత భాగస్వామికి అనారోగ్యము, కోర్టు సమస్యల నుండి పరిష్కారము, తండ్రి తరవు బంధువులతో విరోధము, వుణ్యక్షేత్ర సందర్శనలు.



ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు హృదయంలో ఉంటుంది -మహాత్మాగాంధీ